# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

తెలంగాణ రౌండప్

మంగళవారం 31 డిసెంబర్ 2024 పేజీలు 8


# 2025లో కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయం... హరీశ్ రావు కొత్త దారి వెతుక్కుంటారు

- కేటీఆర్, హరీశ్ రావులకు సినిమా చూపిస్తామన్న బీర్ల ఐలయ్య
- కవితకు బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్న ఐలయ్య
- బీఆర్ఎస్ కథ క్లైమాక్స్‌కు చేరుకుందని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావుకు సినిమా చూపిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... 2025లో కేటీఆర్ అరెస్ట్ కావడం ఖాయమని జోస్యం చెప్పారు. అదే సమయంలో హరీశ్ రావు కొత్త దారి చూసుకుంటారన్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో

- మిగతా 3లో...

# హెచ్చరిక బోర్డులు పెడితే..!! ప్రభుత్వ భూమి కాపాడినట్టేనా..?




## మాజీ మంత్రి మల్లారెడ్డి కబ్జాచేసిన స్థలంలో.. ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు..

- సూరారం సర్వే నెంబర్ 166, 167 ప్రభుత్వ భూమిని కబ్జాచేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి..
- ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఈనె 24న కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహాశీల్దార్‌కి ఫిర్యాదు..
- మల్లారెడ్డి కబ్జాచేసిన "జాగీరుదారుల జమీన్‌లో" కుత్బుల్లాపూర్ తహాశీల్దార్ ప్రభుత్వ బోర్డు..
- 2018లో హెచ్చరిక బోర్డు పెట్టింది కూడా రెవెన్యూ అధికారులే కదా..! కబ్జాకు ఎలా గురైంది సారూ..?
- ఈ ఆరేళ్ళలో రెవెన్యూ వ్యవస్థ విధుల్లో లేరా..? వార్తలు వస్తేనో..! ఫిర్యాదులు చేస్తేనో..! చర్యలా..?
- త్వరలోనే సర్వే చేసి సరిహద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేస్తామన్న రెవెన్యూ అధికారులు..

-2లో


సూరారం సర్వే నెంబర్ 166 లోని 00-07 గుంటల కబ్జాలో హెచ్చరిక బోర్డు..

అధికారుల చర్యలకు అర్థాలే వేరు.. కట్టె విరగదు పాము చావదు.. ఈ సామెత వీరికి వర్తిస్తుందో లేదో కానీ..! రెవెన్యూ అధికారుల విధుల తీరు..! పలువురికి ఆగ్రహం తెప్పిస్తుంది..! ముడుపులు ముట్టే వరకే చర్యలు.. ఆతర్వాత కంటైనర్‌లు పెట్టి నెలలు గడిచినా పట్టించుకోరు.. అందుకు ఉదాహరణ గాజులరామారం సర్వే నెంబర్ "328 పట్ట భూమి" పేరుతో "సర్వే నెం.329 ప్రభుత్వ భూమి"లో కబ్జాదారుల తిష్ట.. అదేచోట గతంలో ఆర్ఐ రజనీకాంత్ పలుమార్లు కూల్చివేతలు జరిపిన సాక్ష్యాలు ఉన్నాయి.. విధుల పట్ల అవగాహన లేకపోతే ఇంటికి వెళ్ళాలి కానీ ప్రభుత్వ భూముల కబ్జాదారులకు అమ్ముడు పోతూ చర్యలకు కాలయాపన చేయడం..! చర్యలకు దూరంగా ఉండటం విధులకే కళంకం..! ఇప్పుడు సూరారం సర్వే నెం.166,167 ప్రభుత్వ భూమిలోనూ 2018 లోనే ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ.. మల్లారెడ్డి కబ్జా చేస్తుంటే కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు ఏం చేశారు..? విహారయాత్రకు వెళ్ళారా..? పత్రికల్లో వార్తలు వస్తేనో..! పలువురు ఫిర్యాదులు చేస్తేనో..! రెవెన్యూ అధికారులు స్పందిస్తారా..? అధికారులకు కబ్జాలపై బాధ్యత లేదా..? 1950 నాటి జాగీరుదారుల జమీన్‌లో బంగ్లా ఉన్నట్లు ఆధారాలను కూడా చెరిపేసి..! తమ తాతల ఆస్తుల లెక్క ఆక్రమిస్తుంటే..! రెవెన్యూ అధికారులు చోద్యంచూస్తున్నారు.. ఇందుకేనా అధికార యంత్రాంగం విధుల్లో ఉన్నది.. నేతల మెప్పుపొందుతూ.. ప్రజల ఆస్తులను పరాధీనం చేస్తున్న రెవెన్యూ అధికారులు.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 30:

సూరారం సర్వే నెంబర్ 166 లోని 00-07 గుంటల కబ్జాలో హెచ్చరిక బోర్డు..

# న్యూఇయర్ వేడుకలు... ఈ రోజు రాత్రి హైదరాబాద్‌లో ఆ ఫ్లైఓవర్లు క్లోజ్

- సైబరాబాద్ పోలీసుల ఆంక్షలు
- ఐటీ కారిడార్‌లోని ఫ్లైఓవర్ల మూసివేత
- నేడు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు మూసివేత



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ రోజు రాత్రి న్యూఇయర్ వేడుకల సందర్భంగా సైబరాబాద్ పోలీసులు ఆంక్షలు విధించారు. మంగళవారం రాత్రి ఐటీ కారిడార్‌లోని ఫ్లైఓవర్లను మూసివేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. డిసెంబర్ 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఇవి మూసివేస్తున్నట్లు చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డుపై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపడతారన్నారు.

-3లో

# చరిత్రలో నిలిచిపోయే చట్టాలు తెచ్చిన గ్రేట్ లీడర్ మన్మోహన్ సింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భారత దేశ ముద్దుబిడ్డ అని.. దేశంలోని అనేక ఉన్నత పదవులను ఆయన నిర్వహించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొనియాడారు. ఇటీవల మరణించిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్కు సంతాపం తెలిపేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం (డిసెంబర్ 30) ప్రత్యేకంగా భేటీ అయ్యింది. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు.

ఈ తీర్మానంపై మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. భారత దేశ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయే చట్టాలను మన్మోహన్ సింగ్ తీసుకొచ్చారని అన్నారు. ఆయన తీసుకొచ్చిన భూసేకరణ చట్టం విప్లవాత్మకమైన లెజిస్లేషన్ అని కీర్తించారు

-3లో

# హెచ్చరిక బోర్డులు పెడితే..!! ప్రభుత్వ భూమి కాపాడినట్టేనా..?

## మాజీ మంత్రి మల్లారెడ్డి కబ్జాచేసిన స్థలంలో.. ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు..




సూరారం సర్వే నెంబర్ 166 లోని 00-07 గుంటల కబ్జాలో హెచ్చరిక బోర్డు..




సూరారం సర్వే నెంబర్ 167 లోని 00-33 గుంటల ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు..

- సూరారం సర్వే నెంబర్ 166, 167 ప్రభుత్వ భూమిని కబ్జాచేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి..
- ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఈనె 24న కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్‌కి ఫిర్యాదు..
- మల్లారెడ్డి కబ్జాచేసిన "జాగీరుదారుల జమీన్‌లో" కుత్బుల్లాపూర్ తహశీల్దార్ ప్రభుత్వ బోర్డు..
- 2018లో హెచ్చరిక బోర్డు పెట్టింది కూడా రెవెన్యూ అధికారులే కదా..! కబ్జాకు ఎలా గురైంది సారూ..?
- ఈ ఆరేళ్లలో రెవెన్యూ వ్యవస్థ విధుల్లో లేరా..? వార్తలు వస్తేనో..! ఫిర్యాదులు చేస్తేనో..! చర్యలా..?
- త్వరలోనే సర్వే చేసి సరిహద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేస్తామన్న రెవెన్యూ అధికారులు..

అధికారుల చర్యలకు అర్థాలే వేరు.. కట్టె విరగదు పాము చావదు.. ఈ సామెత వీరికి వర్తిస్తుందో లేదో కానీ..! రెవెన్యూ అధికారుల విధుల తీరు..! పలువురికి ఆగ్రహం తెప్పిస్తుంది..! ముడుపులు ముట్టే వరకే చర్యలు.. ఆతర్వాత కంటైనర్‌లు పెట్టి నెలలు గడిచినా పట్టించుకోరు.. అందుకు ఉదాహరణ గాజులరామారం సర్వే నెంబర్ "328 పట్ట భూమి" పేరుతో "సర్వే నెం.329 ప్రభుత్వ భూమి"లో కబ్జాదారుల తిష్ట.. అదేచోట గతంలో ఆర్‌వి రజనీకాంత్ పలుమార్లు కూల్చివేతలు జరిపిన సాక్ష్యాలు ఉన్నాయి.. విధుల పట్ల అవగాహన లేకపోతే ఇంటికి వెళ్ళాలి కానీ ప్రభుత్వ భూముల కబ్జాదారులకు అమ్ముడు పోతూ చర్యలకు కాలయాపన చేయడం..! చర్యలకు దూరంగా ఉండటం విధులకే కళంకం..! ఇప్పుడు సూరారం సర్వే నెం.166,167 ప్రభుత్వ భూమిలోనూ 2018 లోనే ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ.. మల్లారెడ్డి కబ్జా చేస్తుంటే కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు ఏం చేశారు..? విహారయాత్రకు వెళ్ళారా..? పత్రికల్లో వార్తలు వస్తేనో..! పలువురు ఫిర్యాదులు చేస్తేనో..! రెవెన్యూ అధికారులు స్పందిస్తారా..? అధికారులకు కబ్జాలపై బాధ్యత లేదా..? 1950 నాటి జాగీరుదారుల జమీన్‌లో బంగ్లా ఉన్నట్లు ఆధారాలను కూడా చెరిపేసి..! తమ తాతల ఆస్తుల లెక్క ఆక్రమిస్తుంటే..! రెవెన్యూ అధికారులు చోద్యంచూస్తున్నారు.. ఇందుకేనా అధికార యంత్రాంగం విధుల్లో ఉన్నది.. నేతల మెప్పుపొందుతూ.. ప్రజల ఆస్తులను పరాధీనం చేస్తున్న రెవెన్యూ అధికారులు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 30:




మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అధికార బలంతో..! సూరారంలోని 1950 నాటి జాగీరుదారుల జమీన్ కబ్జాచేసి ఆక్రమించిన ప్రభుత్వ స్థలంలో రెవెన్యూ అధికారులు సోమవారం ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.. ఈనెల 24న ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్‌కి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే..! కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం గ్రామం సర్వే నెంబర్ 166, 167 ప్రభుత్వ భూమిని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డికి చెందిన సిఎంఆర్ స్కూల్ బిల్డింగుల్లో ఆక్రమించుకొని ఆక్రమణ నిర్మాణం, అక్రమంగా వినియోగంపై 2017 లోనే రెవెన్యూ అధికారులు ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టారు.. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుంటే చర్యలు తీసుకుంటామని నోటీసులు ఇచ్చిన అధికారులకు సవాల్ విసురుతూ..! ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తొలగించి మల్లారెడ్డి తను ఏంటో నిరూపిస్తూ..! దర్జాగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని వాడుకోవడంపై..! 24 డిసెంబర్ 2024న కుత్బుల్లాపూర్ డిప్యూటీ ఎమ్మార్వోకు, ఆర్డీవోకి ఆకుల సతీష్ ఆధ్వర్యంలో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసింది తెలిసిందే.. సోమవారం కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు సంబంధిత ప్రభుత్వ భూములు గుర్తించి ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశారు.. త్వరలోనే సర్వే నిర్వహించి సరిహద్దులు గుర్తించి, ఫెన్సింగ్ వేసి రక్షిస్తామని పేర్కొన్నారు.. సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ అసెంబ్లీలో నంగనాసి మాటలు చెప్పే మాజీ మంత్రి మల్లారెడ్డి..! ఇప్పుడు తన స్కూల్లో ప్రభుత్వ భూమి ఆక్రమణపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. మరోవైపు 2018 లో పెట్టిన బోర్డు పరిస్థితే పునరావృతం కాకుండా రెవెన్యూ అధికారులు చూడాలని సతీష్ గుర్తుచేశారు.. తమ ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టిన రెవెన్యూ అధికారులకు సతీష్ ధన్యవాదాలు తెలిపారు..


పెన్ పవర్
మల్లన్నా..! జాగీరుదారుల 'జాగే'దన్నా


మల్లన్నా..! జాగీరుదారుల 'జాగే'దన్నా..?

ప్రభుత్వ భూమి కబ్జాపై పెన్ పవర్ దినపత్రికలో వార్తా కథనం..



జాగీరుదారుల బంగ్లాను చదును చేసి.. స్కూల్ బస్సుల పార్కింగ్‌గా..చేసింది ఇదే.. ఫైల్ ఫోటో..

2025లో కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయం...

# హరీశ్ రావు కొత్త దారి వెతుక్కుంటారు

- మొదటి పేజీ తరువాయి

బెయిల్ మీద బయట ఉన్న కవితకు బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ కథ క్లైమాక్స్‌కు వచ్చిందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఆయన, ఐఎన్‌టీయూసీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థగా ఉన్న ఐఎన్‌టీయూసీ కార్మికుల హక్కుల కోసం పోరాడుతుందన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసిందన్నారు.

## చరిత్రలో నిలిచిపోయే చట్టాలు తెచ్చిన గ్రేట్ లీడర్ మన్మోహన్ సింగ్

- మొదటి పేజీ తరువాయి

. అలాగే.. అటవీ హక్కుల చట్టంతో ఆదివాసీలకు ఎంతో మేలు జరిగిందన్నారు. సామాన్యులకు సమాచారాన్ని ఇవ్వడం హక్కుగా మార్చారని చెప్పారు. పేదల ఆకలి చావుల కట్టడికి ఆహార భద్రత చట్టం తీసుకొచ్చారన్నారు.

భారత దేశ ప్రయోజనాల కోసమే మన్మోహన్ సింగ్ అమెరికాతో అణు ఒప్పందం చేసుకున్నారని.. ఈ ఒప్పందాన్ని యూపీఏ కూటమిలోని మిత్రపక్షాలు వ్యతిరేకించిన అలాగే ముందుకెళ్లారని గుర్తు చేశారు. ప్రభుత్వం కూలిపోయే పరిస్థితి ఉన్న ధైర్యంగా ముందుకు వెళ్లారని అన్నారు. పీవీ శతాబ్ది జయంతి వేడుకలకు మన్మోహన్ సహకరించారని.. పీవీపై ఉన్న గౌరవాన్ని మన్మోహన్ సింగ్ తన ప్రసంగంలో చెప్పారన్నారు. మన్మోహన్ సింగ్, సోనియా గాంధీల వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని.. కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసి కూడా తెలంగాణ ఇచ్చారని అన్నారు.

## న్యూఇయర్ వేడుకలు... ఈ రోజు రాత్రి హైదరాబాద్‌లో ఆ ఫ్లైఓవర్లు క్లోజ్

- మొదటి పేజీ తరువాయి

న్యూఇయర్ సమయంలో మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. మరోవైపు, న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో డిసెంబర్ 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయన్నారు.

**మెట్రో ప్రయాణ వేళల్లో మార్పులు**

నూతన సంవత్సరాది సందర్భంగా మెట్రో ప్రయాణ వేళల్లోనూ మార్పులు చేశారు. నేడు అర్ధరాత్రి 12.30 వరకు మెట్రో సర్వీసులను పొడిగిస్తూ ఎల్ అండ్ టీ మెట్రో నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎల్ అండ్ టీ మెట్రో వెల్లడించింది. ప్రతి కారిడార్‌లో చివరి మెట్రో స్టేషన్ నుంచి ఆఖరి సర్వీస్ అర్ధరాత్రి 12.30 గంటలకు బయలుదేరుతుందని తెలిపింది.

## కవిత, ఆమె తండ్రి, అన్న బీసీ కాదు!

హైదరాబాద్ పెన్ పవర్: స్థానిక సంస్థల ఎన్నికలు అనగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బీసీలు గుర్తుకొచ్చారని, కానీ ఆమె, ఆమె తండ్రి, అన్న, కుటుంబం బీసీ కాదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ విమర్శించారు. మామూలుగా మిమ్మల్ని దొరలు అంటారని, కానీ తెలంగాణ ప్రజలు మాత్రం మీ కుటుంబాన్ని దొంగలు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా సర్పంచ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కవిత బీసీ నినాదం తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రాష్ట్రంపై ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పు భారం మోపారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రూ.8 లక్షల కోట్లు మాయమయ్యాయని, అవేమయ్యాయో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రాన్ని ముంచేసి... ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకొని సర్పంచ్‌ల ఎన్నికలకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీసీలు ఇలాంటి రాజకీయ ఉచ్చు నుంచి బయటకు రావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

# సాధారణ కాంగ్రెస్ కార్యకర్తకు దక్కిన గౌరవం కూడా పీవీకి దక్కలేదు



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణవాడైన పీవీ నర్సింహారావు పట్ల సోనియా గాంధీ అమర్యాదగా ప్రవర్తించారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సాధారణ నాయకుడికి దక్కిన గౌరవం కూడా మన తెలంగాణ బిడ్డ పీవీకి ఆనాడు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీవీ అంతిమ సంస్కారాలు ఢిల్లీలో జరపడానికి వీల్లేదని సోనియా నాడు హుకుం జారీ చేశారని మండిపడ్డారు. పీవీ నర్సింహారావు భౌతికకాయాన్ని హైదరాబాద్‌కు పంపించారన్నారు. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అన్నారు. తాను కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఆయన వీల్ చైర్‌లో రాజ్యసభకు వచ్చారని తెలిపారు. ఎన్నోసార్లు మన్మోహన్ సింగ్‌కు నమస్కరించే అవకాశం తనకు దక్కిందన్నారు. ఎన్నో ఒత్తిళ్ల మధ్య ఆయన పదేళ్లు ప్రధానిగా పని చేశారని ప్రశంసించారు. మన్మోహన్ సింగ్ మరణాన్ని కూడా కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాజపేయికి ఏర్పాటు చేసినట్లుగానే మన్మోహన్ సింగ్‌కు కూడా స్మారక కేంద్రం ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో ప్రధాని మోదీ ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారన్నారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించే నైతిక అర్హత రాహుల్ గాంధీకి లేదన్నారు.

# మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్ భేటీ.. చర్చ ఈ అంశాలపైనేనా



హైదరాబాద్ పెన్ పవర్: మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఈ భేటీలో కోరారు. సత్యనాదెళ్ల సోమవారం (30 డిసెంబర్ 2024) అమెరికా నుంచి హైదరాబాద్ కు వచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మైక్రోసాఫ్ట్ సీఈవోను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణలో ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్సిటీతో పాటు ఫ్యూచర్ సిటీ గురించి వివరించినట్లు తెలుస్తోంది. స్కిల్ యూనివర్సిటీలో భాగస్వామ్యం కావాలని కోరినట్లు తెలుస్తోంది. తెలంగాణ, హైదరాబాద్ లో మరిన్ని పెట్టుబడులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ తదితర అంశాలపై చర్చ జరిగింది. అమెరికా తర్వాత హైదరాబాద్ లోనే అతిపెద్ద క్యాంపస్ ను ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణలో 6 డాటా సెంటర్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల ప్రకటించారు. ఈ 6 డాటా సెంటర్ల ఏర్పాటుకు రూ.32 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. ఇక మైక్రోసాఫ్ట్ రంగారెడ్డి జిల్లాలో మూడు చోట్ల మైక్రోసాఫ్ట్ డాటా సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. అందుకోసం మేకగూడలో 22 ఎకరాలు, షాద్‌నగర్‌లో 41 ఎకరాలు, చందన్‌వెల్లిలో 52 ఎకరాలను మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేసింది. ఒక్కో డేటా కేంద్రం 100 మెగావాట్ల ఐటీలోడ్ ఉండనుంది. డేటా సెంటర్ల పనులు 70శాతం పూర్తయ్యాయి. మిగతా పనులు పూర్తయితే డేటా సెక్యూరిటీ, క్లౌడ్ సొల్యూషన్స్ రంగాల్లో హైదరాబాద్ అగ్రస్థానానికి చేరుకోనుంది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి సత్యనాదెళ్లను కలిశారు.

# ఈ కొత్త టెక్నాలజీతో 10 లక్షల జాబ్స్ .. సాలరీ ఎంతో తెలుసా?

హైదరాబాద్ పెన్ పవర్: టెక్నాలజీ పెరిగే కొలదీ ఉద్యోగాలు తగ్గిపోతాయనే సందేహాలు చాలా రోజులుగా వినిపిస్తున్నవే. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రవేశంతో ఆ భయం మరింత పెరిగింది. అయితే ప్రస్తుత సాంకేతిక ప్రపంచానికి అవసరాన్ని బట్టి కొత్త టెక్నాలజీ పుట్టుకొస్తూనే ఉంది. దానికి అనుగుణంగా కొత్త ఉద్యోగాలు కూడా వస్తూనే ఉన్నాయి. దానికి కావాల్సిందల్లా కొత్త టెక్నాలజీకి అనుకూలంగా అప్డేట్ అవ్వడమే. ఇండియన్ ఐటీ సెక్టార్ 2030 వరకు 2 మిలియన్ల ఉద్యోగాలు క్రియేట్ చేస్తుందట. అంటే ఐటీ ఇండస్ట్రీలో 2030 వరకు 20 లక్షల జాబ్ క్రియేషన్ జరుగుతుందని ఒక రిపోర్ట్ ద్వారా తెలిసింది. అయితే ఈ 20 లక్షల ఉద్యోగాలలో బ్లాక్ చైన్ జెనరేటివ్ ఏఐ లే ముందు వరుసలో ఉంటాయని చెబుతున్నారు టెక్ ఎక్స్‌పర్ట్‌లు.

ఇండియాలో టెక్నాలజీ స్టాఫ్ ను అందించే క్వెస్ ఐటీ స్టాఫింగ్ నివేదిక ప్రకారం.. 2030 వరకు క్వాంటమ్ కంప్యూటింగ్ , జనరేటివ్ ఏఐ రంగాలు 10 లక్షల ఉద్యోగాలు క్రియేట్ చేస్తాయని నివేదిక వెల్లడించింది.

**బెంగళూరు, హైద్రాబాద్ డామినేషన్:**

రానున్న టెక్నాలజీకి సంబంధించి ఉద్యోగులను అందించడంలో దేశంలో బెంగళూరు, హైద్రాబాద్, పునే ముందు వరుసలో ఉంటాయని రిపోర్ట్ ద్వారా తెలిపింది. బెంగళూరు 43.3 శాతం జాబ్స్ తో టాప్ కంట్రిబ్యూటర్ గా ఉండనుందని, హైద్రాబాద్ 13.4 శాతంతో రెండవ స్థానం, ఇక పునే 10 శాతంతో 3వ స్థానంలో ఉంటుందని నివేదిక వెల్లడించింది.

ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ విభాగాలు భారత ఎకానమీకి 150 బిలియన్ డాలర్ల కంట్రిబ్యూట్ చేస్తాయని క్వెస్ ఐటీ స్టాఫింగ్ సీఈఓ కపిల్ జోషి తెలిపారు. అయితే రానున్న రోజుల్లో ఈ సెక్టార్లలో కనీస ప్రారంభ వేతనం అంటే 0 నుంచి 3 ఏళ్ల అనుభవం ఉన్న వాళ్లకు రూ.6 లక్షల నుంచి ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇక 3 నుంచి 8 ఏళ్ల ఎక్స్‌పీరియన్స్ ఉన్న ఉద్యోగులకు 12 నుంచి 35 లక్షల సాలరీ ఉండొచ్చునని అంచనా వేస్తున్నారు. అత్యధికంగా సీనియర్ లెవల్ ఎంప్లాయిస్ కి 30 నుంచి 40 లక్షల సాలరీ ఉంటుందని నివేదిక ద్వారా తెలిపింది.

# రేవంత్ రెడ్డికి అల్లు అర్జున్‌కు ఎక్కడో చెడినట్లుగా ఉంది... ఎవరూ చెప్పడం లేదు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి, సినీ నటుడు అల్లు అర్జున్‌కు ఎక్కడో చెడినట్లుగా తనకు అనుమానం కలుగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కానీ ఎక్కడ చెడిందో ఇద్దరిలో ఎవరూ చెప్పడం లేదన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... సంధ్య థియేటర్ ఘటన, నటుడు అల్లు అర్జున్ వ్యవహారంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని, అలాంటప్పుడు అసెంబ్లీలో చర్చ ఎందుకని ప్రశ్నించారు. పుష్ప-3 సినిమా రాకముందే సీఎం రేవంత్ రెడ్డి పుష్ప-3ని చూపించారని చురక అంటించారు. ఈ సినిమాకు 1,700 కోట్ల కలెక్షన్లు వచ్చాయని, జాతీయస్థాయిలోనూ ఈ సినిమాకు పేరు వచ్చిందన్నారు. తెలంగాణలో చాలామంది హీరోలు ఉన్నారని... కానీ అల్లు అర్జున్ పట్ల ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. వారి మధ్య ఎక్కడో చెడిందన్నారు. ఆరు గ్యారెంటీల అమలును పక్కదారి పట్టించేందుకే అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారని విమర్శించారు.

# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ వాయిదా

**వచ్చే నెల 3న తీర్పు వెలువరిస్తామన్న న్యాయస్థానం**

**రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై పోలీసుల కౌంటర్**

**ప్రస్తుతం మధ్యంతర బెయిల్ పై హీరో**




**హైదరాబాద్ పెన్ పవర్:**సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటకు, రేవతి మరణానికి కారణమయ్యారనే కేసులో పోలీసులు హీరో అల్లు అర్జున్ ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా.. కౌంటర్ దాఖలు చేయాలంటూ నాంపల్లి కోర్టు చిక్కడపల్లి పోలీసులకు సూచించింది. ఈ కేసులో పోలీసులు అల్లు అర్జున్ ను ఏ11 నిందితుడిగా చేర్చారు. తాజాగా అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ పై సోమవారం కోర్టు విచారణ చేపట్టింది. పోలీసులు దాఖలు చేసిన అఫిడవిట్ ను పరిశీలించింది. బెయిల్ కోసం అల్లు అర్జున్ న్యాయవాదులు, ఇవ్వొద్దని పోలీసుల తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలను విన్న కోర్టు.. జనవరి 3న తీర్పు వెలువరిస్తామని చెబుతూ కేసును వాయిదా వేసింది.

# ఆధ్యాత్మికం : నమస్కారం.. ఎంతో సంస్కారం.. ఎన్ని రకాలు.. ఎంత మేలు చేస్తాయో తెలుసా..!

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలిసినవాళ్లు ఎదురుపడితే హలో.. హాయ్ అని పలకరిస్తారు. ఉదయం అయితే గుడ్ మార్నింగ్.. చెప్తారు. అదే సాయంత్రం అయితే గుడ్ ఈవినింగ్ అంటారు. కానీ దేవుడికి, గురువులకు, పెద్దవాళ్లకు నమస్కారం చేస్తారు. నమస్కారం అంటే కేవలం పలకరింపు మాత్రమే కాదు. ఎదుటి వ్యక్తి మీదున్న అభిమానాన్ని, గౌరవాన్ని, కృతజ్ఞతను తెలియజేయడం. నమస్కారం చేసేటప్పుడు నమస్తే అని చెప్పడంతోపాటు చేతులు జోడిస్తారు. అది శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. నమస్కారం చేయడం ఎదుటివాళ్లలోని మంచి తనాన్ని గుర్తించి, వాళ్ల స్వభావానికి విధేయత ప్రకటించడమే అని మన పురాణాలు చెప్తున్నాయి.

ఎందుకు

నమస్కారం- ......నమస్తే.... అనే సంస్కృత పదం నుంచి పుట్టింది. 'నమస్' అంటే వందనం, ఆరాధించడం, మర్యాద ఇవ్వడం, గౌరవాన్ని వ్యక్తీకరించడం, ప్రణామం వంటి అర్థాలున్నా యి. కానీ ఈ రోజుల్లో ఒక చెయ్యి పైకెత్తి, గాల్లోకి విసురుతూ, కేవలం నోటితో.... షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటూ చెప్పడం మామూలై పోయింది.

కొందరు సెల్యూట్ ను కూడా నమస్కారం అనుకుంటున్నారు. కానీ రెండు చేతుల్ని జోడించి, హృదయానికి హత్తుకునేలా చెప్పడమే నమస్కారం. మనిషిలో ఉన్న అహాన్ని పోగొట్టుకుని, ప్రేమ, ఆప్యాయత, మానవత్వం, స్నేహం కలిగి ఉంటామని తెలియజేయడమే నమస్కారం ప్రధాన ఉద్దేశం. అలాగే నమస్కారంలో 'నమ' అంటే వంగి ఉండటం అనే అర్థం కూడా ఉంది. దేవుడు, తల్లిదండ్రులు, గురువులు. పెద్దల దగ్గర అణకువగా ఉండాలని కూడా నమస్కారం సూచిస్తుంది.

**మేలు**

మనిషి శరీరం కూడా ఒక విద్యుత్ అయస్కాంత




క్షేత్రం లాంటిదే. నమస్కారం చేసేటప్పుడు రెండు వేళ్ల కొసలు ఒకదానితో ఒకటి తాకుతాయి. వాటికి, కళ్లు, చెవులు, మెదడుకు సంబంధం ఉంటుంది. అందువల్ల అవి చైతన్యం పొందుతాయి. దాంతో నమస్కారం పెట్టిన వ్యక్తిని మర్చిపోకుండా గుర్తుపెట్టుకోవచ్చు. నమస్కారం అనేది కేవలం శరీర భాషే కాదు. మనసు భాష కూడా తల్లిదండ్రులు, గురువులు, పెద్దలకు నమస్కారం చేస్తే... వారి పట్ల గౌరవం, వినయ విధేయతలు, ఆత్మీయతను కలిగి ఉంటానని చెప్పడమే.

అందుకే రెండు చేతులు హృదయం దగ్గరకు తెచ్చి నమస్కారం చెప్పాలంటారు పెద్దలు. వయసులో పెద్దవాళ్లకు నమస్కారం పెడితే, వాళ్ల దీవెనలు పిల్లలకు మేలు చేస్తాయని నమ్ముతారు. అలాగే నమస్కా రం పెట్టిన వ్యక్తి నుంచి ప్రేరణ పొందుతారు. మనసులో ఉన్న అహాన్ని తొలిగించుకుంటారు.. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవో భవ, అతిథిదేవోభవ అన్న మాటలు ఈ సంస్కా రాన్ని తెలిపేవే.

**రకాలు**


నమస్కారం అంటే ఏదో హాయ్ చెప్పినంత సులభం కాదు. దానికో పద్ధతి ఉంది. ఎలా చెప్పాలి?. ఎన్ని రకాలుగా చెప్పాలి? అని పూర్వీకులు వివరించారు. అసలు శరీరంలోని ఎనిమిది అవయవాలతో చేసేదే ఉత్తమమైన నమస్కారం. దాన్నే సాష్టాంగ నమస్కారం అని కూడా అంటారు. చేతులు, పాదాలు, మోకాళ్లు, వక్షస్థలం, తల, కళ్లు, మనస్సు, మాట... వీటన్నింటితో చెయ్యాలి.

అయితే స్త్రీలకు మరో రకమైన నమస్కారం ఉంది. ఎందుకంటే స్త్రీ మాతృస్వరూపిణి. పరాశక్తిగా కూడా పూజిస్తారు. మహిళల వక్షస్థలం, నడుము భూమికి తగలడం మంచిది కాదని అంటారు. అందుకే, ఆమె పంచాంగ నమస్కారం చేస్తే సరిపోతుంది. అంటే తల, చేతులు, భుజాలతో మాత్రమే చేయాలి.

అయితే వీటితో పాటు ఇంకొన్ని రకాల నమస్కారాలూ ఉన్నాయి. తలను మాత్రమే వంచి చేసేది ఏకాంగ నమస్కారం. నోటితో నమస్తే చెప్తూ చేసేది వాచిక నమస్కారం. ఏది ఏమైనా దేవుడికి భక్తిశ్రద్ధలతో, మనఃపూర్వకంగా నమస్కారం చేస్తే మంచి ఫలితం ఇస్తుందని ఆధ్యాత్మిక వేత్తలు చెపుతున్నారు.

# న్యూ ఇయర్ షాక్ : హైదరాబాద్ సిటీలోని.. ఓ పెద్ద పబ్ లో డ్రగ్స్ పట్టివేత..

**హైదరాబాద్ పెన్ పవర్:**న్యూ ఇయర్ సందర్భంగా హైద్రాబాద్ పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. పలు ప్రాంతాల్లో డ్రగ్స్ సరఫరా జరుగుతుందని సమాచారం తో గత రెండు మూడు రోజులుగా దాడులు నిర్వహిస్తున్నారు. తాజాగా టీఎస్ నాబ్ (యాంటీ నార్కోటిక్స్) పోలీసులు గచ్చిబౌలి లోని పలు హోటళ్లు, పబ్ లలో తనిఖీలు చేపట్టారు. కొండాపూర్ మస్జీద్ బండ లోని మాయ కన్వెన్షన్ పక్కన ఉన్న క్వాక్ అరేనా పబ్ లో డ్రగ్స్ వినియోగం జరుగుతుందని సమాచారం అందుకున్న టీఎస్ నాబ్ పోలీసులు.. ఈవెంట్ కు వచ్చిన కస్టమర్లకు డ్రగ్ టెస్ట్ లు నిర్వహించారు. తనిఖీల్లో డ్రగ్స్ సేవించినట్లు తేలడంతో ఏడుగురిని %ూ చీూదీ% పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. నిందితులు ఈవెంట్ లో డ్రగ్స్ తీసుకున్నారా లేక బయట డ్రగ్స్ తీసుకుని ఈవెంట్ కు వచ్చారా అన్న కోణం లో దర్యాప్తు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యం




పెట్టుకుంది. హైద్రాబాద్ తదితర ప్రాంతాల్లో డ్రగ్స్ వినియోగం ఎక్కడ ఉన్నా ఉపేక్షించవద్దని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. అయితే న్యూఇయర్ సందర్భంగా డ్రగ్స్ వాడకం ఎక్కువగా ఉండొచ్చన్న అనుమానాలతో పోలీసులు తనిఖీలు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**సంగారెడ్డి జిల్లాలో రూ.1.60 లక్షల విలువైన మద్యం బాటిళ్లు సీజ్**

అదే సందర్భంలో న్యూ ఇయర్ వేడుకల కోసమని తరలిస్తున్న అక్రమ మద్యం బాటిళ్లను పోలీసులు సీజ్ చేశారు. సంగారెడ్డి జిల్లా మొగుడం పల్లి చెక్ పోస్ట్ వద్ద రూ.1.60 లక్షల విలువైన 64మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు ఆబ్కారి శాఖ అధికారులు. గోవా నుండి కారు లో అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను సీజ్ చేసి నలుగురిని అరెస్ట్ చేసి, కారును సీజ్ చేశారు.

# న్యూ ఇయర్ పార్టీలకు వెళుతున్నారా.. ఈ రూల్స్ తెలుసుకోండి.. లేకపోతే జైలుకే




**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూ ఇయర్.. న్యూ ఇయర్.. మరికొన్ని గంటల్లో పాత ఏడాదికి గుడ్ బై చెప్పి కొత్త ఏడాదికి స్వాగతం పలకబోతున్నాం. ఈ వేడుకలకు హైదరాబాద్ మహా నగరం సిద్ధమయ్యింది. హోటళ్లు, పబ్‌లు, రెస్టారెంట్లు, రిసార్టులు న్యూ ఇయర్ వేడుకలకు ముస్తాబయ్యాయి. యువత కూడా ఎవరి ప్లాన్లు వారు చేసుకుంటున్నారు. స్నేహితులతో కలిసి ఫుల్‌గా ఎంజాయ్ చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఇవన్నీ బాగానే గీత దాటితే తాట తీస్తామంటున్నారు పోలీసులు. ఎవరు ఏం చేయాలనుకున్నా నిబంధనలు ఖచ్చితంగా ఫాలో కావాల్సిందే అంటున్నారు హైదరాబాద్ పోలీసులు. న్యూ ఇయర్ వేడుకల పేరుతో యువత తాగి రోడ్లపై హంగామా చేస్తే తాట తీస్తామని వార్నింగ్ ఇస్తున్నారు. పబ్స్, హోటల్స్‌లో డ్రగ్స్ వాడితే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

**ఈవెంట్ అనుమతులు, భద్రత**

న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించే ప్రీమియం హోటళ్లు, క్లబ్‌లు, బార్‌లు, రెస్టారెంట్‌లు కనీసం రెండు వారాల ముందుగా పోలీస్ శాఖ నుంచి అనుమతులు పొందాలని నగర్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశించారు. ఈ సంస్థలు అన్ని ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ ప్రదేశాలలో సీసీటీవీ కెమెరాలు అమర్చాలని సూచించారు.

**అడ్డగోలు సౌండ్‌లు వద్దు**

న్యూ ఇయర్ వేడుకలు అర్థ రాత్రి 1 గంట వరకు జరుపుకోవచ్చు.

సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా అవుట్‌డోర్ సౌండ్ సిస్టమ్‌లను రాత్రి 10 గంటలలోపు ఆఫ్ చేయాలి. అదే ఇండోర్ సౌండ్ సిస్టమ్‌లను 45 డెసిబుల్స్‌కు మించకుండా అర్ధరాత్రి 1 గంట వరకూ పెట్టుకోవచ్చు.

**నో డ్రగ్స్**

ఈసారి డ్రగ్ సంబంధిత కార్యకలాపాలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా న్యూ ఇయర్ వేడుకలు జరిగే ప్రదేశాలలో పార్కింగ్ స్థలాలు, ఏకాంత ప్రదేశాలలో నిఘా పెంచారు.

తాగినోళ్లకు మళ్లీ మళ్లీ పోయొద్దు

ఎక్సైజ్ చట్టం ప్రకారం, మద్యం మత్తులో ఉన్న అతిథులకు మద్యం అందించకూడదని పోలీసులు నిర్వాహకులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

**తాగి వాహనం నడిపితే.. తాట తీస్తారు**

మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాలు, జైలుశిక్ష, వాహనాల జప్తు వంటి కఠిన చర్యలు ఉంటాయని న్యూ ఇయర్ వేడుకల పేరుతో హంగామా చేసే వారిని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## తండ్రి వర్ధంతికి చిరంజీవి నివాళి




**హైదరాబాద్ పెన్ పవర్:** టాలీవుడ్ సీనియర్ నటుడు చిరంజీవి తండ్రి వెంకట్రావు వర్ధంతి. ఈ సందర్భంగా మెగాస్టార్ తన ఇంట్లో తండ్రికి నివాళి అర్పించారు. ఆయన పేరిట ప్రత్యేకంగా పూజలు చేయించారు. తన తల్లి అంజనా దేవి, భార్య సురేఖ, సోదరుడు నాగేంద్రబాబు దంపతులతో కలిసి చిరు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం తాలూకు ఫొటోలు, వీడియోను ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. "జన్మనిచ్చిన ఆ మహనీయుడ్ని ఆయన స్వర్గస్తులైన ఈ రోజున స్మరించుకుంటూ..." అంటూ చిరు ట్వీట్ చేశారు. అదే సమయంలో తన మామ అల్లు రామలింగయ్యకు కూడా చిరంజీవి నివాళులు అర్పించారు. ఇక చిరంజీవి సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన 'బింబిసార' ఫేం వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' మూవీ చేస్తున్నారు. ఆ తర్వాత మరో యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలాతో సినిమా చేయనున్నారు. ఇటీవలే అధికారికంగా ఈ ప్రాజెక్టుపై ప్రకటన కూడా వచ్చింది. నేచురల్ స్టార్ నాని ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇలా యువ హీరోలకు పోటీగా చిరంజీవి వరుసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు.

# శాసన సభలో గందరగోళం.. రికార్డుల నుండి ఏలేటి వ్యాఖ్యలు తొలగింపు



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ అసెంబ్లీలో స్వల్ప గందరగోళం నెలకొంది. ఇటీవల మరణించిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు సంతాపం తెలిపేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం (డిసెంబర్ 30) ప్రత్యేకంగా భేటీ అయ్యింది. మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై నిర్మల్ ఎమ్మెల్యే, బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటీ మహేశ్వర్ రెడ్డి చేసిన కామెంట్స్ వివాదానికి దారి తీశాయి. భారత మాజీ ప్రధాని, తెలంగాణ బిడ్డ పీవీ నర్సింహా రావు అంత్యక్రియలను కాంగ్రెస్ గౌరవప్రదంగా నిర్వహించలేదని.. ఆయనకు భారత రత్న ఇవ్వకుండా కాంగ్రెస్ అవమానించిందని మహేశ్వర్ రెడ్డి అన్నారు. కానీ పీవీ సేవలను మోదీ సర్కార్ గుర్తించి భారత రత్నతో గౌరవించిందని.. అలాగే మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను కేంద్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించడమే కాకుండా.. మన్మోహన్ సింగ్ స్మారక స్థూపానికి స్థలం కేటాయిస్తామని ప్రధాని మోడీ చెప్పారన్నారు ఏలేటి. కాంగ్రెస్ పీవీకి ఇవ్వని గౌరవం బీజేపీ మన్మోహన్ సింగ్ కు కల్పించిందని అన్నారు.

ఈ క్రమంలో ఏలేటీ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ సంతాపం తీర్మానంపై చర్చ సందర్భంగా ఏలేటి రాజకీయ ప్రసంగాలు ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సైతం మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలను సభ రికార్డుల నుండి తొలగించాలని శ్రీధర్ బాబు స్పీకర్ ను కోరారు. దీంతో ఏలేటి వ్యాఖ్యలను పరిశీలించిన స్పీకర్.. సభ రికార్డుల నుండి ఆయన వ్యాఖ్యలను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. 2024, డిసెంబర్ 26వ తేదీన అనారోగ్యంతో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందిన విషయం తెలిసిందే. దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించడంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన సింగ్ కు సంతాపం తెలపాలని తెలంగాణ అసెంబ్లీ నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ప్రత్యేకంగా తెలంగాణ అసెంబ్లీ భేటీ అయ్యి.. మన్మోహన్ సింగ్‌కు నివాళుర్పించారు సభ్యులు.

## అట్టహాసంగా ప్రారంభించిన కామన్ డైట్ ఆరంభ శూరత్వమేనా?: కేటీఆర్

- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ప్రశ్నల వర్షం
- గురుకులాలను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టే ప్రయత్నం చేస్తున్నారా? అంటూ నిలదీత
- ఏడాదిలో 50 మందికి పైగా విద్యార్థులు మరణించినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న కేటీఆర్
- కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శం ఉంటే ఇప్పుడు అంతులేని నిర్లక్ష్యమంటూ మండిపాటు



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. "అట్టహాసంగా ప్రారంభించిన కామన్ డైట్ ఆరంభ శూరత్వమేనా? గురుకులాలను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టే ప్రయత్నం చేస్తున్నారా? అందుకే ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల్లో, విద్యార్థుల తల్లిదండ్రులలో అభద్రతా భావం పెంచుతున్నారా ? ఏడాదిలో 50 మందికి పైగా విద్యార్థులు మరణించినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా ఉన్న గురుకులాలపై ఇప్పుడు అంతులేని నిర్లక్ష్యం చూపిస్తున్నారు" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## అర్ధరాత్రి 12.30 గంటల వరకు మెట్రో.. సేఫ్ జర్నీకి గుడ్ న్యూస్



**హైదరాబాద్ పెన్ పవర్:**కొత్త ఏడాది 2025కి స్వాగతం చెబుతూ.. హైదరాబాద్ మెట్రో గుడ్ న్యూస్ చెప్పింది. అర్ధరాత్రి 12 గంటల 30 నిమిషాల వరకు మెట్రో సర్వీసులు నడపనున్నట్లు వెల్లడించింది. 2024 డిసెంబర్ సాయంత్రం నుంచి మొదలయ్యే న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ను దృష్టి పెట్టుకుని.. ప్రయాణికుల భద్రత, పార్టీ నుంచి సురక్షితంగా ఇళ్లకు చేరుకునేందుకు హైదరాబాద్ మెట్రో.. తన సర్వీసుల టైం పొడిగించింది. 2025, జవవరి ఒకటో తేదీ అర్ధరాత్రి 12 గంటలకు న్యూ ఇయర్ కు వెల్ కం చెప్పిన తర్వాత.. పార్టీల నుంచి ఇళ్లకు సేఫ్ గా వెళ్లేందుకు అవకాశం కల్పిస్తూ.. అర్ధరాత్రి 12 గంటల 30 నిమిషాల వరకు సర్వీసులు నడపనుంది. లాస్ట్ సర్వీస్ 12 గంటల 30 నిమిషాలకు టెర్మినల్ నుంచి బయలుదేరి ఒంటి గంట 15 నిమిషాలకు లాస్ట్ స్టాప్ ఉంటుందని.. ప్రయాణికులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించింది హైదరాబాద్ మెట్రో. డిసెంబర్ 31వ తేదీ రాత్రి ఫ్లై ఓవర్లు మూసివేయనున్నారు.. రోడ్లపై ట్రాఫిక్ రద్దీ సహజంగానే ఎక్కువగా ఉండనుంది.. దీంతో ప్రయాణికుల సౌకర్యార్థం సర్వీసులు పొడిగించినట్లు వెల్లడించింది. పార్టీలకు వెళ్లే వారు.. పార్టీల నుంచి ఇంటికి చేరుకునే వారు.. మెట్రోలో జర్నీ చేసి హ్యాపీగా ఇంటికి వెళ్లొచ్చని ఓ ప్రకటనలో వెల్లడించింది హైదరాబాద్ మెట్రో..

## సోషల్ మీడియాను మంచి కోసం ఉపయోగిద్దాం: హీరో నిఖిల్



**హైదరాబాద్ పెన్ పవర్:**వివిధ సోషల్ మీడియా మాధ్యమాలు పెడ ధోరణులకు వేదికగా మారుతుండడం పట్ల టాలీవుడ్ యువ హీరో నిఖిల్ విచారం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాను మంచి కోసం, మంచిని ప్రోత్సహించడం కోసం ఉపయోగిద్దామని తాజాగా పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ద్వారా సానుకూల దృక్పథాన్ని వ్యాపింపజేద్దామని సూచించారు. ఫేక్ న్యూస్ ను కట్టడి చేద్దామని, ఆన్ లైన్ వేధింపులకు అడ్డుకట్ట వేద్దామని నిఖిల్ పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సోషల్ మీడియాలో చెడ్డ పోస్టులు పెట్టబోమని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. “మనం ఏదైనా వస్తువు కొనేటప్పుడు ఎక్స్ పైరీ డేట్ చెక్ చేస్తాం. కానీ సోషల్ మీడియాలో ఓ న్యూస్ ఫేక్ న్యూసా, ఒరిజినల్ న్యూసా అని ఎందుకు చెక్ చేయడంలేదు? ఆ... ఏముందిలే అని మనం సరదాగా షేర్ చేసే ఆ ఫేక్ న్యూస్ కొన్ని జీవితాలను నాశనం చేస్తుంది. అందుకే ఓ న్యూస్ ను షేర్ చేసే ముందు, అది నిజమా, కాదా అని ఒక్కసారి చెక్ చేసుకోండి. సోషల్ మీడియాను పది మందికి ఉపయోగపడేలా వాడదాం... ఇబ్బందిపడేలా కాదు” అని నిఖిల్ ఓ వీడియో సందేశం విడుదల చేశారు.

## 2025లో వీటిని గట్టిగా అనుకోండి.. చేసుకునే తీర్మానాలను లైట్ తీసుకోవద్దు..!




**హైదరాబాద్ పెన్ పవర్:**న్యూ ఇయర్ వచ్చిందంటే కొత్త ఆశలు, కోరికలు ఉరకలు వేస్తాయి.కొందరైతే కొత్త కొత్త తీర్మానాలు చేసుకుని కొత్త సంవత్సరంలో ఏవేవో చేయాలని అనుకుంటారు. కానీ, అలా అనుకునేవాళ్లలో చాలామంది ఫెయిల్ అవుతూనే ఉంటారు. అందుకు కారణాలు బోలెడు ఉండొచ్చు. కానీ, సులువైన మార్గాలు పాటిస్తే ఆ రెజుల్యేషన్స్ పూర్తి చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు..నార్మల్ట్ పీపుల్ కి గోల్ సెట్ కాదనేది పచ్చి అబద్ధం. ఆ లక్ష్యాన్ని చిన్నగా సెట్ చేసుకోవడం ద్వారా అనుకున్నవి నెరవేర్చుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు ఒక పుస్తకం చదవాలని అనుకున్నారనుకోండి. ‘ఆ పుస్తకాన్ని గంటలో మొత్తం చదివేద్దాం... అనుకోవడం కంటే అదే గంటలో ఒక లైన్ మాత్రమే చదివేద్దాం.. అనుకోండి. అప్పుడు ఎంచుకున్న గోల్ చాలా చిన్నగా, సులువుగా అనిపిస్తుంది. పనిని తేలికగా పూర్తి చేసుకోగలుగుతారు. అందుకే ఎదుటి వాళ్లు నవ్వుకున్నాసరే... గోల్స్ అనేవి స్టుపిడ్ అండ్ స్మాట్ గా ఉండాలి. ఫెయిల్ అయ్యే శాతం జీరోగా ఉండాలి. అప్పుడే కాన్ఫిడెన్స్ లెవల్ పెరిగి అనుకున్నది సాధించుకో గలు గుతారు. డెయిలీ ఎక్సర్ సైజులు చేద్దాము సుకునే వాళ్ల విషయంలో ఈ ఐడియా బాగా పని చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

### ఎఫర్ట్

శ్రమ పడనంత వరకు మనిషికి .. మనసుకు హాయిగా ఉంటుంది. కానీ, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటుంది. ఈరోజుల్లో మోషన్ మోడ్లోకి వెళ్లడమనేది తప్పనిసరిగా మారింది. అయితే ఆశ్రమను ఎక్కువ స్థాయిలో ఖర్చు పెట్టకుండానే మనం అనుకున్నది సాధించుకోవచ్చు. అందుకోసం మనం చేయాలనుకున్న పనిని ....మినీ హ్యాబిట్ గా మార్చుకోవాలి. ఉదాహరణకు రోజూ ఉదయం ఓ అరగంట యోగా చేయాలనుకుంటారు. కానీ, ఏవేవో పనులు అడ్డుతగులు తుంటాయి. అంతే ఆ యోగాను ఒకటి నుంచి. ..ఐదు నిమిషాలు చేసేలా శ్రమ పెట్టండి. దీనివల్ల పెద్ద శ్రమ ఉండదని పనిని సులువుగా చేసుకోగలుగుతారు. అయితే ఆ చిన్న అలవాటు పెద్ద అలవాటుగా మారాలంటే మాత్రం కచ్చితంగా కాస్త ఎక్కువ శ్రమ అవసరం.

### క్విట్ ఇగో..

అహం (ఇగో) వల్ల ఒక్కోసారి అనుకున్న పనులు నెరవేర్చుకోలేదు. ప్రతీ ఒక్కరిలో విల్ పవర్ (ధృడ నిశ్చయం) 100 శాతం ఉంటుంది కానీ, ఇగో వల్ల సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కోల్పోతారు. అందుకే ఏదైనా తీర్మానం చేసుకున్నప్పుడు... ఇగోను తప్పకుండా పక్కన పెట్టాలి. దృఢ నిశ్చయంతో ముందుకు సాగాలి. అప్పుడే ఆత్మ విశ్వాసం పెరిగి.. అనుకున్నది సాధించుకోగలుగుతారు.

పైగా సెట్ చేసుకునేవి చిన్న చిన్న లక్ష్యాలే కాబట్టి బిజీ షెడ్యూల్ లో కుదరదు అనే మాటకు అస్కారం ఉండదు.

### నో టార్గెట్

ఒక తీర్మానం చేసుకుంటాం. ఆ పనిని చిన్నగా మొదలుపెడతాం. కానీ అది అలవాటుగా మారణానికి ఎన్నిరోజులు పడుతుంది? ఎప్పటి వరకు అలా చేస్తూ పోవాలి? మాక్స్ వెల్ మాల్స్ థియర్ ప్రకారం ఒక పని హ్యాబిట్ గా మారడానికి కనీసం 21 రోజులు పడుతుంది. అదే పనిని రోజూ క్రమం తప్పకుండా కాసేపు చేస్తే మాత్రం నెల నుంచి రెండు నెలలు పడుతుందట. అలాంటప్పుడు ఒక రెజల్యూషన్ కోసం ఎన్నిరోజులు కష్టపడాలన్న ప్రశ్న ఎదురవుతుంది. అయితే చేస్తున్నది చిన్న పనే కాబట్టి కంటిన్యుట్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. టార్గెట్ పెట్టుకోవాల్సిన పని అస్సలు అక్కర్లేదు.

### ఎమోషనల్ పుష్

మినీ హ్యాబిట్స్... అనేవి ఎమోషనల్ పుష్ ను ఇస్తాయి. తద్వారా చెడు అలవాట్లను దూరం చేసుకోవచ్చు. ఉదాహరణకు ఒక వ్యక్తికి చాక్లెట్ లు ఎక్కువగా తినడం అలవాటు .. దాంతో అధిక బరువు సమస్యతో బాధపడుతుంటారు. అందుకే న్యూ ఇయర్ రెజల్యూషన్ కింద చాక్లెట్లు పూర్తిగా మానేద్దాం అనుకుంటారు. ఒకటి రెండు, రెండు రోజులు తర్వాత షరా – మాములే. గ్యాస్ ను పూడ్చేందుకు ఒకేసారి ఎక్కువ తినడంతో, అంతకు ముందున్న సమస్య కన్నా ఎక్కువే. ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే అలవాట్లను ఒక్కసారే కాకుండా మెల్లి మెల్లిగా మానేందుకు ప్రయత్నించాలి. దీనివల్ల సెల్ఫ్ బిలీవ్ నెస్ (స్వీయ విశ్వాసం) పెరిగి అఅలవాటు దూరం చేసుకోవచ్చు.

### ఇవి కామన్

న్యూ ఇయర్ రెజల్యూషన్స్ పరిమితులు ఉండవు.. సామాన్యుల దగ్గరి నుంచి సెలబ్రిటీల దాకా ఎవరైనా చేసుకుంటారు. సాధ్యా సాధ్యాలను పక్కన పెడితే వాటిల్లో కామన్ గా చేసుకునే తీర్మానాలు కొన్ని ఉంటాయి కొత్త సంవత్సరంలో తీసుకున్న తీర్మానాల్లో ..ఫిట్ నెస్...లక్ష్యం పెట్టుకోవడం ఆశ్ర్యకరం కాదు. కొత్త తీర్మానం చేయడమే కాదు దాన్ని ఆచరణలో పెట్టడమూ అంతే ముఖ్యం. బాడీ మాస్ ఇండెక్స్ బట్టి బరువు ఎన్ని కిలోలు తగ్గాలో, ఎన్ని కేజీలు పెరగాలో లక్ష్యం నిర్దేశించుకుని.. ముందుకు సాగాలి.

ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలనుకుంటే అందుకు తగ్గట్లుగా తిండి కూడా అవసరం. అందుకే ‘ఈట్ బెటర్” తీర్మానం చేసుకుంటారు కొందరు. అయితే ఏదీ పడితే అది తినడం అనుకోవడం కన్నా ఆరోగ్యవంతమైన ఆహారానికి ప్రాధాన్యం ఇప్పడం మంచిది.ఏదో ఒక మంచి నిర్ణయంతో కొత్త ఏదానికి స్వాగతం చెప్పాలని కొందరు. అనుకుంటారు. ఈ క్రమంలో తమకు పనికి దాని అలవాట్లకు ఫుల్ స్టాప్ పెడు తుంటారు. దీనినే ‘క్విట్ బ్యాడ్ హ్యాబిట్స్” ఇంటారు. ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తే వాటిని దూరం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు.

మనిషి ఒత్తిడికి గురికావడానికి, ఇతర రకాల సమస్యలకు కారణం ఆర్థిక ప్రణాళిక లోపాలే. అందుకే ‘గెట్ అవుట్ ఆఫ్ డెబిట్’ తీర్మానం అవసరం ఏదాదిలో సంపాదించే ఆదాయం ఎలా ఖర్చు పెట్టాలి? అన్నది ముందే బడ్జెట్ వేసుకుంటారు కొందరు. తద్వారా కాస్త అటూ ఇటూ అయినప్పటికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏడాదంతా గడపొచ్చన్న ధీమా ఏర్పడుతుంది. అదే సమయంలో మరింత ఆదాయం పొందే మార్గాలను చేయాల్సిన... ప్రయత్నాలను గుర్తించాలి. మొత్తానికి అప్పులు లేని ప్రశాంతమైన జీవనం గడపొచ్చు.

కొత్త వ్యక్తులతో పరిచయం (మీట్ సమ్ వన్)... సుదూర ప్రయాణాలు (ట్రావెల్ మోర్), చెత్త విషయాలను పక్కనబెట్టి కొత్త విషయాలను నేర్చుకోవడం (లెర్న్ సమ్ థింగ్ న్యూ) ...ఉద్యోగాలు.... ఒత్తిడిలో ఉండేవాళ్లు ఎక్కువ నిద్ర(స్లీప్ మోర్) తీర్మానాలు కామన్ గా కనిపిస్తుంటాయి. అన్నింటి కంటే ముఖ్యంగా కుటుంబ సభ్యులకు సమయం కేటాయించాలి. తద్వారా వ్య క్తిగతంగా కొంత ఒత్తిడి నుంచి దూరం కావడంతో పాటు కుటుంబానికి కూడా ఆనందాన్ని అందించిన వారవుతారు.

## చంద్రబాబుకు థ్యాంక్స్ చెప్పిన తెలంగాణ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్ పెన్ పవర్:**శ్రీవారి దర్శనంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించి నందుకు ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు సాయంత్రం ఆమె సోషల్ మీడియా వేదికగా ఈ అంశంపై ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అంగీకరించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కృషి చేశామని, ఇది ఫలించిందన్నారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్రజాప్రతినిధుల సిఫార్సును అంగీకరించడం కొత్త సంవత్సర కానుకగా అభివర్ణించారు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నిత్యం పరస్పర సహకారం అవసరమన్నారు. ఇది ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులకు ఆమోదం తెలిపినందుకు గాను ఏపీ సీఎంతో పాటు ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# నా లవర్‌నే బ్లాక్‌మెయిల్ చేస్తావా.. బెస్ట్ ఫ్రెండ్‌ని సుత్తితో కొట్టి చంపిన మైనర్..

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంకా మెజారిటీ కూడా దాటలేదు.. ఓటు హక్కు కూడా రాలేదు.. కానీ అప్పుడే లవ్.. ఆ పేరుతో ప్రాణాలతో చెలగాటం ఆడే మైనర్ యువకుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. ఉత్తర ప్రదేశ్ లోని మీరట్ లో తన ఫోన్ నుండి తన గర్ల్ ఫ్రెండ్ ఫోటీలు, వీడియోలు దొంగిలించాడని, అమ్మాయిని బ్లాక్ మెయిల్ చేశాడని స్నేహితుడుని సుత్తెతో కొట్టి చంపాడు ఓ మైనర్ బాలుడు. విషయం తెలుసుకున్న పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా తప్పు ఒప్పుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం 17 ఏళ్ల అభినవ్ (బాధితుడు), అతని స్నేహితుడు (నిందితుడు) ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ చదువుతున్నారు. మీరట్ లో ఇరుగుపొరుగున ఉండే ఈ ఇద్దరు ఫ్రెండ్స్ ఇంజినీరింగ్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం ప్రిపేర్ అవుతున్నారు. శనివారం (29 డిసెంబర్ 2024) ఇద్దరూ కోచింగ్ కి వెళ్లారు. సాయంత్రం అభినవ్ ఇంటికి రాకపోవడంతో.. తమ కొడుకు రాలేదేంటని అడగగా తను ఎక్కడికి వెళ్లాడో తనకు తెలియదని సమాధానం చెప్పాడు. రాత్రి అవుతున్నా అభినవ్ రాకపోయేసరికి పోలీసులకు ఫిర్యాదు చేశాడు తండ్రి సునీల్ కుమార్. అభినవ్ ఫ్రెండ్ పైనే



అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్ చూపించి ప్రశ్నించారు. ఇద్దరూ ఒకే చోట ఉన్నారు.. కలిసి తిరిగారు కదా.. మరి అభినవ్ ఎక్కడ అని ప్రశ్నించగా సుత్తితో కొట్టి చంపినట్లు ఒప్పుకున్నాడు. అభినవ్ తన ఫోన్ నుంచి తన గర్ల్ ఫ్రెండ్ తో ఉన్న ఫోటోస్, వీడియోస్ తనకు తెలియకుండా తీసుకున్నాడని చెప్పాడు. ఫోటోలు సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తానని బ్లాక్ మెయిల్ చేశాడని, అందుకే చంపేయాలని ప్లాన్ చేసినట్లు తెలిపారు. అనుకున్నట్లుగానే పథకం ప్రకారం అభినవ్ ను చంపినట్లు ఒప్పుకున్నాడు. ఇంత చిన్న వయసులో ఇంత నేర ప్రవృత్తి ఉందో చూడండి. మీరు కూడా మీ పిల్లల కదలికలను గమనిస్తూ ఉండండి. వాళ్లు ఫోన్ తో ఏం చేస్తున్నారో ఓ కంట కనిపెట్టండి. లేదంటే ఇలాంటి ఘటనలు మన దగ్గర కూడా జరగడానికి ఆస్కారం ఉంది.

# బాబోయ్.. 2025, జనవరి 1 నుంచి ఇన్ని రూల్స్ మారబోతున్నాయా..?

**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూ ఇయర్ వచ్చేస్తుందంటే చాలు.. ఆ జోష్ వేరుగా ఉంటుంది. పార్టీ ఎక్కడ ప్లాన్ చేసుకుందాం, ఎంత గ్రాండ్ గా కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలనే ప్లాన్స్ లో బిజీబిజీగా ఉంటుంటారు. కానీ.. కొత్త సంవత్సరం వస్తుందంటే మారేది క్యాలెండర్ మాత్రమే కాదు కొన్ని రూల్స్ కూడా. ప్రతీ సంవత్సరం లానే 2025లో కూడా కొన్ని కీలక మార్పులుచేర్పులు అమల్లోకి రానున్నాయి. జనవరి 1(బుధవారం), 2025 నుంచి మారనున్న రూల్స్ ఏంటో ఓ లుక్కేద్దాం..

యూపీఐ 123పే నగదు బదిలీ పరిమితి పెంపు: యూపీఐ 123పే నగదు బదిలీ పరిమితిని రూ. 5 వేల నుంచి 10 వేలకు పెంచుతూ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(%చీూజ×%) నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం జనవరి 1, 2025 నుంచి పూర్తి స్థాయిలో అమల్లోకి రానుంది. స్మార్ట్ ఫోన్ కొనేందుకు ఆర్థిక స్థోమత సహకరించని ఫీచర్ ఫోన్ యూజర్లకు నగదు బదిలీ చేసుకునేందుకు %చీూజ×% తీసుకొచ్చిన విధానమే యూపీఐ 123పే. ఈ విధానంలో ఇంటర్నెట్ అవసరం లేకుండానే మన ఖాతా నుంచి మరొకరి ఖాతాకు డబ్బును పంపించుకోవచ్చు. మారనున్న ఇన్‌కం ట్యాక్స్ రూల్స్: 2024 బడ్జెట్‌లో భాగంగా తీసుకున్న నిర్ణయాలు 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమల్లోకి వస్తాయన్న సంగతి తెలిసిందే. 2025, జులైలో ఇన్ కం ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేయాల్సి




ఉన్న క్రమంలో.. బడ్జెట్ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు 2025లో ట్యాక్స్ తగ్గింపుల పైన, మినహాయింపుల పైన ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.

ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు కొత్త సంవత్సరంలో కీలక అప్డేట్: ఈపీఎఫ్ఓ ఖాతాదారులు త్వరలో ఏటీఎంల నుంచి నేరుగా నగదు విత్ డ్రా చేసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు కేంద్ర కార్మిక శాఖ సెక్రటరీ సుమిత దావ్రా ఇప్పటికే వెల్లడించారు. జనవరి 2025 నుంచే ఈ సదుపాయానికి సంబంధించిన ప్రక్రియ మొదలుకానుంది. 2025 మే లేదా జూన్ నుంచి ఈపీఎఫ్ఓ ఖాతాదారులు తమ ఖాతాలోని డబ్బును ఏటీఎంల నుంచి విత్ డ్రా చేసుకునే వెసులుబాటు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. 2025లో పెరగనున్న కార్ల ధరలు: కొత్త సంవత్సరం వచ్చిందంటే కొత్తగా ఏమైనా కొనాలనే ఆలోచనలో చాలామంది ఉంటారు. ఈ సంవత్సరంలో ఇల్లు కొనాలని, కారు కొనాలని.. రకరకాల ఆలోచనలు చేస్తూ లెక్కలేస్తుంటారు. 2025లో కారు కొనాలని భావిస్తున్న వారికి కొత్త సంవత్సరం గడ్డు కాలమనే చెప్పాలి. జనవరి 1, 2025 నుంచి

కీలక ఆటోమొబైల్ కంపెనీలైన హ్యుందాయ్, మారుతీ సుజుకీ, మహీంద్రా, హోండా, ఆడీ, బీఎండబ్ల్యూ, మెర్సిడెస్ -బెంజ్ కంపెనీల కార్ల ధరలు 3 శాతానికి పైగా పెరగనున్నాయి. ప్రొడక్షన్ కాస్ట్ పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. అంటే.. 2025లో కారు కొనాలనే ఆలోచన ఉంటే కాస్తంత అదనంగా ఖర్చు చేయాల్సిందే.

# రేవంత్ రెడ్డిని పవన్ కల్యాణ్ ప్రశంసించడంపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసించడాన్ని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తప్పుబట్టారు. పవన్ కల్యాణ్‌కు రేవంత్ రెడ్డిలో ఏం మంచి కనిపించిందోనని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని అమలు చేయనందుకు ఆయనకు నచ్చారేమోనని విమర్శలు గుప్పించారు.

రేవంత్ రెడ్డి గొప్ప నాయకుడని పవన్ కల్యాణ్ అన్నారని, దీనిపై మీరేం చెబుతారని ఓ మీడియా ప్రతినిధి... బండి సంజయ్‌ని ప్రశ్నించారు. మీడియా ప్రతినిధి ప్రశ్నపై బండి సంజయ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ఎందుకు గొప్ప నాయకుడిగా కనిపించాడో పవన్ కల్యాణ్‌కు తెలియాలన్నారు. ఎందులో గొప్పనో, ఏ యాంగిల్ లో గొప్పనో తనకైతే తెలియదన్నారు. రైతు భరోసా, తులం బంగారం, 2 లక్షల ఉద్యోగాలు, రూ.4 వేల నిరుద్యోగ భృతి, రూ.4 వేల ఆసరా పెన్షన్ ఇస్తున్నామని చెవిలో చెబితే గొప్పవాడిగా కనిపించాడేమోనని ఎద్దేవా చేశారు.

# అల్లు అర్జున్ గురించి పవన్ కల్యాణ్ చెప్పింది ఇదే: ఎస్కేఎన్

సంధ్య థియేటర్ ఘటనపై స్పందించిన పవన్ కల్యాణ్

అల్లు అర్జున్ ప్రస్తావన తెచ్చిన ఏపీ డిప్యూటీ సీఎం


అయితే మీడియాలో కొన్ని కథనాలపై నిర్మాత ఎస్కేఎన్ అభ్యంతరం

పవన్ వ్యాఖ్యల ఫుల్ వీడియో పంచుకున్న వైనం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లు అర్జున్ అంశంపై స్పందించి, కొన్ని వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. మీడియాలో ఎక్కడ చూసినా పవన్ వ్యాఖ్యలే కనిపిస్తున్నాయి. అయితే, ఈ ఘటనలో అల్లు అర్జున్ తప్పిదం ఉందని పవన్ అన్నట్టుగా కొన్ని కథనాలు రాగా, వాటిని టాలీవుడ్ నిర్మాత, అల్లు కుటుంబ సన్నిహితుడు ఎస్కేఎన్ ఖండించారు. దురదృష్టవశాత్తు జరిగిన ఘటనలో ప్రతి ఒక్కరూ అల్లు అర్జున్ ను ఒంటరివాడ్ని చేశారు... ఈ ఘటనలకు అల్లు అర్జున్ ఒక్కడ్నే ఎలా నిందిస్తారు?... ఇదీ అల్లు అర్జున్ గురించి, సంధ్య థియేటర్ ఘటన గురించి పవన్ కల్యాణ్ చెప్పింది అంటూ ఎస్కేఎన్ వివరణ ఇచ్చారు. తప్పుడు సమాచారానికి, పుకార్లకు స్వస్తి పలకడానికి ఇదే సమయం అంటూ, ఇవాళ పవన్ మీడియాతో మాట్లాడిన వీడియోను కూడా ఎస్కేఎన్ పంచుకున్నారు.

## "మా అత్తను త్వరగా చంపు తల్లీ" అంటూ రూ.20 నోటుపై రాసి హుండీలో వేశారు!





**హైదరాబాద్ పెన్ పవర్:**కొత్తగా మొక్కుకునే వారు, మొక్కు చెల్లించుకునే వారు ఆలయాల్లోని హుండీల్లో కానుకలు వేయడం తెలిసిందే. కొందరు నగదు రూపంలో, కొందరు వస్తు రూపంలో హుండీలో కానుకలు వేస్తుంటారు. అయితే, కర్ణాటకలోని కలబుర్గి పట్టణంలో ఉన్న భాగ్యమతి అమ్మవారి ఆలయంలోని హుండీలో ఓ కరెన్సీ నోటుపై రాసి ఉన్న అక్షరాలు అందరినీ విస్మయానికి గురిచేశాయి. అమ్మా... మా అత్తను త్వరగా చంపు తల్లీ అంటూ ఓ రూ.20 నోటుపై రాసి హుండీలో వేశారు. ఆ అక్షరాలు కన్నడ భాషలో ఉన్నాయి. పరకామణిలో హుండీ సొమ్మును లెక్కిస్తుండగా ఈ నోటు కంటబడింది. అయితే, అత్తను చంపమని రాసింది కోడలో, మరి అల్లుడో తెలియదు కానీ... ఆ నోటు మాత్రం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

## కొరియా విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ వ్యక్తి స్పృహ వచ్చాక ఏం చెప్పాడంటే..!



**హైదరాబాద్ పెన్ పవర్:**దక్షిణ కొరియాలో ఆదివారం జరిగిన విమాన ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలతో బయటపడిన విషయం తెలిసిందే. విమానం పేలిపోయి అందులోని 179 మంది చనిపోగా.. ఇద్దరు మాత్రం తీవ్ర గాయాలతో బయటపడ్డారు. విమానానికి మంటలు అంటుకోవడంతో వేగంగా స్పందించిన రెస్క్యూ టీం.. ప్రాణాలతో ఉన్న ఈ ఇద్దరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఆపై అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నామని, ఇద్దరూ క్షేమంగానే ఉన్నారని వైద్యులు తెలిపారు.ప్రమాద సమయంలో స్పృహ తప్పిన ఫ్లైట్ అటెండెంట్ సాయంకాలం కళ్లు తెరిచాడని చెప్పారు. దీంతో అతడి ద్వారా ఈ ఘోర ప్రమాదానికి కారణం తెలుసుకుందామని ప్రయత్నించిన పోలీసులకు నిరాశ తప్పలేదు. వివరాలు చెబుతాడని ఆశించిన బాధితుడు తిరిగి తమనే ఎదురు ప్రశ్నించాడని, అసలు ఏం జరిగిందని, విమానంలో ఉన్న తాను ఆసుపత్రిలోకి ఎప్పుడు వచ్చానని అడిగాడని పోలీసులు తెలిపారు. బాధితుడు షాక్ నుంచి ఇంకా తేరుకోలేదని డాక్టర్లు చెప్పారు. కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు బాధితుడిని సియోల్ లోని మరో ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.మరో బాధితురాలికి తీవ్ర గాయాలు కావడంతో వైద్యులు ఐసీయూలో ఉంచి చికిత్స చేస్తున్నారు. దీంతో ఆమెతో మాట్లాడేందుకు వీలు లేకుండా పోయిందని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. బాధితులలో ఎవరైనా కోలుకుంటే తప్ప విమాన ప్రమాదానికి ముందు ఏం జరిగిందనే వివరాలు తెలిసే అవకాశం లేదని వివరించారు. కాగా, దక్షిణ కొరియాలోని ముయాన్ ఎయిర్ పోర్టులో ఆదివారం ఉదయం జెజు ఎయిర్ సంస్థకు చెందిన విమానం క్రాష్ ల్యాండింగ్ కావడంతో 179 మంది చనిపోయిన విషయం తెలిసిందే.

## మన్మోహన్ కు భారత రత్న ఇవ్వాలంటూ అప్పట్లోనే ప్రణబ్ ప్రతిపాదన



**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ ప్రధాని, దివంగత నేత మన్మోహన్ సింగ్ కు భారత రత్న ప్రకటించాలనే డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది. ఆయన అంత్యక్రియలు జరిపించిన చోటనే స్మారక చిహ్నం నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూలంగానే స్పందించింది. అయితే, మన్మోహన్ ను దేశ అత్యుత్తమ అవార్డు భారతరత్నతో సత్కరించాలని మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ భావించారట. ఆయన రాష్ట్రపతిగా ఉన్న కాలంలోనే ఈ అవార్డు ప్రధానం చేయాలని ప్రతిపాదించారట. ఈ విషయాన్ని ప్రణబ్ ముఖర్జీ కూతురు శర్మిష్ఠ ముఖర్జీ తాజాగా వెల్లడించారు.ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న గొప్ప ఆర్థిక వేత్త, భారత ఆర్థిక రంగంలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని ప్రణబ్ ముఖర్జీ తన డైరీలో రాసుకున్నారని శర్మిష్ట చెప్పారు. అలాంటి గొప్ప నేతను భారత రత్నతో సత్కరించడం సముచితమని 2013లోనే ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై రాష్ట్రపతి హోదాలో కేబినెట్ సెక్రెటరీతో మాట్లాడానని, పులక్ ఛటర్జీతో చర్చించాలని సూచించానని డైరీలో రాసుకున్నారు. నాటి కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీ అభిప్రాయం తెలుసుకుని చెప్పాలని కేబినెట్ సెక్రెటరీని ఆదేశించానని ప్రణబ్ పేర్కొన్నారు. అయితే, ఆ తర్వాత ఏం జరిగింది, మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఎందుకు ఇవ్వలేదనే వివరాలను ప్రణబ్ తన డైరీలో వెల్లడించలేదని శర్మిష్ఠ చెప్పారు. ఈమేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

## హెచ్-1బీ వీసాపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేసిన ఎలాన్ మస్క్



**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా తదుపరి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనలో కీలక భాగస్వామి కాబోతున్న బిలియనీర్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ హెచ్-1బీ వీసాపై మరోసారి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. నైపుణ్యమున్న విదేశీ ఉద్యోగులను అమెరికాకు తీసుకురావడానికి ఉపయోగిస్తున్న హెచ్-1బీ వీసా విధానం విచ్ఛిన్నమైందని, భారీ సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు."కనిష్ఠ వేతనాన్ని గణనీయంగా పెంచడం, హెచ్-1బీ వీసా నిర్వహణ వార్షిక వ్యయాన్ని జోడించడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చు. ఇలా చేస్తే దేశీయులను కాదని విదేశీయులను రిక్రూట్ చేసుకోవడం మరింత ఖరీదైనదిగా మారిపోతుంది" అని ఎలాన్ మస్క్ వ్యాఖ్యానించారు.ప్రపంచంలో అత్యుత్తమ ప్రతిభావంతులకు అమెరికా ఒక గమ్యస్థానంగా ఉండాలని, అయితే హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్ అందుకు ఒక మార్గం కాకూడదంటూ 'ఎక్స్' వేదికగా ఓ నెటిజన్ వ్యాఖ్యానించాడు. ఈ ట్వీట్‌పై ఎలాన్ మస్క్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, హెచ్-1బీ వీసాలను రక్షించడానికి యుద్ధానికి వెళతానంటూ ఎలాన్ మస్క్ ఈ మధ్యే వ్యాఖ్యానించారు. ఈ విషయమై డొనాల్డ్ ట్రంప్ మద్దతుదారులతో కూడా ఇటీవల ఆయన గొడవకు దిగారు.ట్రంప్ ప్రభుత్వంలో భాగస్వాములు కాబోతున్న ఎలాన్ మస్క్‌తో పాటు భారతీయ-అమెరికన్ టెక్ వ్యవస్థాపకుడు వివేక్ రామస్వామి కూడా హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌కు మద్దతు తెలుపుతున్నారు. అయితే, భారీ సంస్కరణాలు తీసుకురావాల్సి ఉందని అంటున్నారు. ఎలాన్ మస్క్ హెచ్-1బీ వీసా ద్వారానే దక్షిణాఫ్రికా నుంచి అమెరికాకు వలస వెళ్లారు.

## అమెరికా మాజీ ప్రెసిడెంట్ కు హర్యానా గ్రామంతో లింక్.. ఏకంగా ఊరి పేరునే మార్చుకున్న గ్రామస్థులు

**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా మాజీ ప్రెసిడెంట్ జిమ్మీ కార్టర్ వందేళ్ల వయసులో ఆదివారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కార్టర్.. కుటుంబ సభ్యుల మధ్య తుదిశ్వాస వదిలారని ఆయన ఫ్యామిలీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కార్టర్ ఇక లేరనే వార్త తెలిసి భారతదేశంలోని ఓ మారుమూల గ్రామానికి చెందిన ప్రజలు విచారం వ్యక్తం చేశారు. కార్టర్ లేకపోయినా ఆయన పేరు మాత్రం కలకాలం ఉంటుందని చెప్పారు. కార్టర్ పేరునే తమ గ్రామానికి పెట్టుకున్నట్లు వివరించారు. అదే హర్యానాలోని కార్టర్ పురి గ్రామం.. భారత్ లో పర్యటించినపుడు జిమ్మీ కార్టర్ ఈ గ్రామాన్ని సందర్శించారు. 1960 లలో జిమ్మీ కార్టర్ తల్లి, సామాజిక కార్యకర్త అయిన లిలియాన్ గార్డీ కార్టర్ హర్యానాలోని దౌలతాపూర్ గ్రామంలో కొంతకాలం పాటు నివసించి పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు. 1978 లో అమెరికా ప్రెసిడెంట్ జిమ్మీ కార్టర్ భారత్ లో పర్యటించారు. ఆ సమయంలో తన తల్లి సేవచేసిన గ్రామాన్ని సందర్శించాలని భావించడంతో అధికారులు ఏర్పాట్లు చేశారు. దౌలతాపూర్ ను సందర్శించిన కార్టర్.. అక్కడి ప్రజలతో మాట్లాడి గ్రామ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. లిలియాన్ కార్టర్ కుమారుడు అమెరికా అధ్యక్ష హోదాలో తమ గ్రామానికి రావడంపై దౌలతాపూర్ గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి దక్కిన గౌరవంగా భావించారు. ఈ నేపథ్యంలోనే గ్రామం పేరును మార్చుకున్నారు. జిమ్మీ కార్టర్ పేరుతో 'కార్టర్ పురి' గా నామకరణం చేసుకున్నారు.